హైదరాబాద్
10-9-2023
సంపుటి:08
సంచిక: 353
పేజీలు: 4
వెల: రూ.5/-
CEO & Editor : G. PRUDHVIRAJ
RNI NO: TELTEL/2016/73311
www.samasamajam.in

# సమ సమాజం

SAMA SAMAJAM TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Warangal, Medak, Karimnagar, Kammam, Vishakapatnam, Vijayawada, Ongole

# అరెస్ట్.. హైటెన్షన్

- నంద్యాలలో అరెస్టు చేసిన సీఐడీ.. విజయవాడకు తరలింపు
- తాడేపల్లి సిట్ కార్యాలయంలో అర్ధరాత్రి దాటేదాకా విచారణ
- ఏడు గంటలపాటు అధికారుల ప్రశ్నలు.. ఆపై స్వల్ప విరామం
- ప్రశ్నల మీద ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరి చేసే ప్రయత్నం
- మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచడంలోనూ అదే డ్రామా
- అర్ధరాత్రి 2 గంటల సమయానికి కొనసాగుతున్న సస్పెన్స్



నంద్యాల, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): తీవ్ర ఉత్కంఠ, ఉద్రిక్తతల మధ్య విపక్షనేత, టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబును సీఐడీ అధికారులు అరెస్టు చేశారు. శుక్రవారం అర్ధరాత్రి హైడ్రామా మొదలుపెట్టి... శనివారం ఉదయం 6.15 గంటలకు ఆయనను అరెస్టు చేస్తున్నట్లు ప్రకటించారు. 7.40 గంటలకు రోడ్డు మార్గాన విజయవాడకు తరలించారు. ఏ కేసులో అరెస్టు చేస్తున్నారన్న విషయాన్ని అటు సీఐడీ అధికారులు, ఇటు పోలీసులు చివరి వరకూ గోప్యంగా ఉంచారు. 'బాబు ష్యూరిటీ–భవిష్యత్తు గ్యారెంటీ' కార్యక్రమంలో భాగంగా నంద్యాల, కర్నూలు జిల్లాల్లో రెండు రోజుల పర్యటనకు వచ్చిన చంద్రబాబు శుక్రవారం రాత్రి నంద్యాలలో ఆర్కే ఫంక్షన్ హాల్‌లో బస చేశారు. రాత్రి 11 గంటల సమయంలో చంద్రబాబును అరెస్టు చేయబోతున్నట్టు విస్తృతంగా ప్రచారం జరిగింది. దీంతో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున అక్కడికి చేరుకున్నారు. అదే సమయంలో భారీగా పోలీసు బలగాలను మోహరించారు. చంద్రబాబును అరెస్టు చేయడానికి సిట్ చీఫ్, ఇంటెలిజెన్స్ డీఐజీ రఘురామిరెడ్డి, డీఎస్పీ ధనుంజయుడు తదితరులు శుక్రవారం అర్ధరాత్రి తర్వాత 2.30 గంటల ప్రాంతంలో "ఏ నేరం చేశానో చెప్పకుండా అర్ధరాత్రి వచ్చి అరెస్టు చేస్తామంటూ పోలీసులు భయభ్రాంతులకు గురిచేశారు. ఒక సామాన్యుడికి కూడా తాను ఏం తప్పు చేశాను? అనే విషయం తెలుసుకునే హక్కు ఉంటుంది. కానీ నేను ఏం అడిగినా

## మొరాకోలో మృత్యుఘోష

- వెయ్యి మందికి పైగా మృతి.. 1500 మందికి గాయాలు
- భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 6.8గా నమోదు
- మరకేశ్, అల్ హౌస్ నగరాల్లో భారీగా ప్రాణ, ఆస్తి నష్టం
- పొరుగు దేశాలు అల్జీరియా, పోర్చుగల్‌లోనూ ప్రభావం

2లో



## జీ20 పంతం.. ఉగ్రవాదం అంతం!

టెర్రరిజం ఏ రూపంలో ఉన్నా ఖండిస్తాం
ఆర్థిక, వస్తుపరమైన, రాజకీయ సహకారం లేకుండా చేస్తాం
మతవిద్వేషంపై రాజీ లేని పోరు
మతస్వేచ్ఛ, భావవ్యక్తీకరణ స్వేచ్ఛ, సంఘాల హక్కులు కీలకమైనవి
దేశాల పరిస్థితులను బట్టి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9: ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా దానిని ఖండించాల్సిందేనని జీ 20 కూటమి స్పష్టం చేసింది. ఈ మేరకు ఉగ్రవాద సంస్థలకు ఆశ్రయం, ఆర్థిక, రాజకీయ, వస్తుపరమైన సహాయం లభించకుండా అంతర్జాతీయంగా వివిధ దేశాల మధ్య సహకారాన్ని బలోపేతం

2లో

## లోకేశ్ హైడ్రామా

తన తండ్రి చంద్రబాబును చూడటానికి విజయవాడ వెళ్తానని పట్టు
రాజోలు మండలం పొదలాడలో రోడ్డుపై బైఠాయింపు



అమలాపురం/రాజోలు: స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో టీడీపీ అధినేత చంద్రబాబును సీఐడీ అరెస్టు చేయడంతో ఆయన కుమారుడు నారా లోకేశ్ బస చేసిన హోటల్ వద్ద హైడ్రామా చోటు చేసుకుంది. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఉండేందుకు లోకేశ్‌ను బయటకు రాకుండా పోలీసులు అడ్డుకున్నారు. అయితే తన తండ్రిని చూసేందుకు విజయవాడ వెళ్లడానికి అనుమతి ఇవ్వాలంటూ తాను బస చేసిన హోటల్ బయట రోడ్డుపై బైఠాయించి లోకేశ్ నిరసన



## విమోచన దినోత్సవ నిర్వీర్యానికి కుట్ర'

రాష్ట్రపతిభవన్‌లోనూ విమోచనోత్సవం: కిషన్‌రెడ్డి
నచ్చినోళ్లకే బీసీ బంధు ఇస్తున్నారు: రఘునందన్

హైదరాబాద్, తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఈనెల 17న కేంద్రం అధికారికంగా నిర్వహించబోతుంటే బీఆర్ఎస్, కాంగ్రెసలు మజ్లిసతో కుమ్మక్కై ఆ కార్యక్రమాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షు డు కిషన్‌రెడ్డి ఆరోపించారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పాల్గొంటున్న ఈ ఉత్సవాలను దెబ్బతీసేందుకు అదే రోజున బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు సభలు ఏర్పాటు చేసుకున్నాయన్నారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడంపైనా సీఎం కేసీఆర్, రాష్ట్ర ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. ఈసారి రాష్ట్రపతి భవన్‌లోనూ తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో

2లో

## వాస్తవాలను కప్పిపుచ్చుతున్న కేంద్రం

ఢిల్లీలో మురికివాడల తొలగింపుపై రాహుల్ గాంధీ విమర్శ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9 : భారత్‌కు వచ్చిన జీ20 దేశాల ప్రతినిధులకు దేశంలో వాస్తవ పరిస్థితులు కనిపించకుండా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. "గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మన

2లో





2లో

## బీఆర్ఎస్, బీజేపీ ఆటలిక సాగవు

- కుట్రలెన్ని చేసినా తుక్కుగూడలో కాంగ్రెస్ సభ అడ్డుకోలేరు
- కేసీఆర్ సర్కారు పతనం ఖాయమైనందుకే కుయుక్తులు
- రజాకార్లను మించిన కేసీఆర్ దోపిడీ: పీసీసీ చీఫ్ రేవంత్
- కాంగ్రెస్ జిల్లా, మండల, బ్లాక్ అధ్యక్షులకు శిక్షణ

హైదరాబాద్/మహేశ్వరం, రాష్ట్రంలో బీఆర్ఎస్, కేంద్రంలో బీజేపీ ఆటలు ఇక సాగబోవని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజలు ఆ రెండు పార్టీలను గద్దె దించి కాంగ్రెసకు అధికారం కట్టబెట్టబోతున్నారని తెలిపారు. ఈ నెల 17న రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడలో నిర్వహిచే విజయ భేరి సభ స్థలాన్ని శనివారం పరిశీలించిన సందర్భంగా, టీపీసీసీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, బ్లాక్ అధ్యక్షులకు ఇస్తున్న శిక్షణ కార్యక్రమంలోనూ రేవంత్ మాట్లాడారు. సోనియాగాంధీ సభ కోసం మొదట పరేడ్ గ్రౌండ్‌ను

# సంపాదకీయం



## విప్లవం రగిలించిన అగ్ని కణం

తెలంగాణ విముక్తి ఉద్యమంలో మెరిసిన అగ్ని కణమే వీరనారి చాకలి ఐలమ్మ. నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి పొందేందుకు సాగుతున్న పోరు ఐలమ్మ రాకతో భూమి కోసం, భుక్తి కోసం రైతాంగ సాయుధ పోరాటంగా రూపుదాల్చింది. తెలంగాణ సాయుధ పోరాటానికి దిశానిర్దేశం కల్పించి సాయుధ పోరాటాన్ని చరిత్రలో చిరస్థాయిగా నిలిపిన వీరవనిత ఐలమ్మ. వ్యవసాయక విప్లవం రగిలించిన అగ్నికణం చాకలి ఐలమ్మ స్త్రీ జాతికి ఆదర్శనీయం. ఆమె జీవితం మహిళా లోకానికి మార్గదర్శకం. ఆమె పోరాట స్ఫూర్తి, దేశ్‌ముఖ్‌ను ఎదిరించిన వైనం మహిళా శక్తికి స్ఫూర్తిదాయకం. చిట్యాల ఐలమ్మ ఉమ్మడి వరంగల్ జిల్లా రాయపర్తి మండలం పాలకుర్తి నియోజకవర్గంలోని కిష్టాపురం గ్రామంలో సాధారణ రజక కుంటుంబంలో జన్మించింది. అతిపిన్న వయస్సులోనే పాలకుర్తి గ్రామానికి చెందిన చిట్యాల నర్సింహతో వివాహం జరిగింది. వీరికి ఐదుగురు సంతానం. కులవృత్తి చేసుకుంటూ జీవిస్తున్న తరుణంలో పాలకుర్తిలో ఆంధ్రమహాసభ ఏర్పడింది. నల్ల నరసింహులు, ఆరుట్ల రామచంద్రారెడ్డి తదితర నాయకులు పాలకుర్తి కేంద్రంగా 1945లో ఆంధ్ర మహాసభను ఏర్పరిచారు. ఐలమ్మతోపాటు అనంతోజు బ్రహ్మయ్య , జీడి సోమనర్సయ్య , మామిండ్ల మల్లయ్య, మామిండ్ల కొమురయ్య , చుక్క సోమయ్య , మామిండ్ల ఐల్లయ్యలతోపాటు మరికొంత మంది యువకులు ఆంధ్ర మహాసభలో చేరారు. ఐలమ్మ ఇల్లే సంఘానికి కేంద్రంగా మారింది. సంఘ నాయకులకు రక్షణ కల్పించడం, భోజన వసతి కల్పించడం ఐలమ్మ పని. రజాకార్ ఉపసేనాని విస్నూరు దేశ్‌ముఖ్ రాపాక రామచంద్రారెడ్డి ఆయన కుమారుడు జగన్ మోహన్ రెడ్డి (బాబుదొర)లు 60 గ్రామాలలో ఆడిందే ఆట, పాడిందే పాట. ప్రజలను హింసించడం, చంపటం, వెట్టిచాకిరీ చేయించుకోవడం వంటి ఎన్నో అకృత్యాలకు ఒడిగట్టారు. ఖాసీం రజ్వీ నాయకత్వాన ఉన్న రజాకార సేనలను పోషిస్తూ విస్నూరులో పోలీసు ఠాణాను ఏర్పాటు చేసుకున్నారు. ఈ క్రమంలో ప్రజలకు ఆంధ్రమహాసభ ఎడారిలో ఒయాసిస్సులా కన్పించింది. ఆంధ్ర మహాసభను ప్రజలు ఆదరించడం మొదలుపెట్టారు. విస్నూరు దేశ్‌ముఖ్ ఆంధ్ర మహాసభను అంతం చేయాలని పంతం పట్టాడు. ఈ క్రమంలో 1945 ఫిబ్రవరిలో పాలకుర్తి జాతర వచ్చింది. ఈ జాతర సందర్భంగా సంఘం ప్రచారం చేపట్టాలని ఆంధ్రమహాసభ పాలకుర్తి దళం ఆర్గనైజర్ చకిలం యాదగిరిరావు అనుకున్నారు. బహిరంగ సభ ఏర్పాటుకు సంఘం కార్యకర్తలతో చర్చించి కేంద్ర కమిటీకి తెలుపడంతో బహిరంగ సభకు ఆరుట్ల రామచంద్రారెడ్డి నిజాం ప్రభుత్వం నుంచి అనుమతి పొందారు. బహిరంగ సభను పాలకుర్తిలో ఏర్పాటు చేశారు. బహిరంగసభ జయప్రదమైతే తన పరువు పోతుందని భయపడిన దేశ్‌ముఖ్ రామచంద్రారెడ్డి సభను భగ్నం చేసి ఆరుట్ల రామచంద్రారెడ్డిని చంపాలని 60 మంది గూండాలను పాలకుర్తికి పంపాడు. రామచంద్రారెడ్డిని చంపేందుకు ఆ గూండాలు విశ్వ ప్రయత్నం చేశారు. దీంతో బహిరంగ సభకు పోలీసు రక్షణ అడిగితే దేశ్‌ముఖ్‌తో కుమ్మక్కైన పోలీస్ అధికారి బందోబస్తుకు నిరాకరించారు. దీంతో ఆరుట్ల రామచంద్రారెడ్డి బహిరంగ సభ రద్దు చేసుకున్నారు. సభ రద్దు విషయాన్ని సంఘం కార్యకర్తలకు తెలిపేందుకు ఆరుట్ల వాలంటీర్ల రక్షణలో ఓ ఇంటిలో ఉండగా రాత్రి 9 గంటల సమయంలో వనమా వెంకన్న నాయకత్వంలో గూండాలు ఆరుట్లపై దాడికి ప్రయత్నించారు. దీన్ని పసిగట్టిన సంఘం కార్యకర్తలు గూండాలపై ఎదురుదాడికి దిగగా వెంకన్న తలపగిలింది. దీంతో గుండాలు పారిపోయారు. ఈ దాడితో సంఘం కార్యకర్తలైన ఐలమ్మ కుటుంబంతో పాటు, నాయకులపై విస్నూరు పోలీసులు కేసులు నమోదు చేశారు. ఇందులో 10 మందిని పోలీసులు అరెస్టు చేసి విస్నూరు పోలిసుస్టేషన్‌కు తరలించారు. సుబ్బారావు, ఆరుట్ల రామచంద్రారెడ్డి పాలకుర్తి ప్రాంతంలోని కొండాపురంలో గల గిరిజన ఇండ్లల్లో తలదాచుకున్నారు.

సంఘానికి అండగా ఉన్న ఐలమ్మ కుటుంబాన్ని పాలకుర్తిలో లేకుండా చేసేందుకు దేశ్‌ముఖ్ వ్యూహం పన్నిండు. పాలకుర్తి పట్వారి శేషగిరిరావును దేశ్‌ముఖ్ ఏజెంటుగా ఏర్పాటు చేసుకొని ఐల్లమ్మ కుటుంబంపైకి ఉసి గొల్పిండు. దేశ్‌ముఖ్ అండతో విర్రవీగిన శేషగిరిరావు ఐలమ్మ కుంటుంబాన్ని పొలం దున్నేందుకు నాగళ్లను పంపమనగా అందుకు ఆమె తిరస్కరించింది. దీంతో రెచ్చిపోయిన శేషగిరిరావు పాలకుర్తిలో సంఘం లేకుండా చేస్తానని, సంఘం కార్యకర్తల ఇండ్లు దున్ని విత్తనాలు వేస్తానని, గ్రామాన్ని తగులబెడ్తానని ప్రతిజ్ఞ చేసిండు. దీంతో ఆగ్రహంతో సంఘం కార్యకర్తలు శేషగిరిరావు ఇంటిని గునపాలతో తవ్వి నేల మట్టం చేశారు. నేలమట్టమైన ఇంటి స్థలాన్ని దున్ని మొక్కజొన్న విత్తనాలు వేశారు. నాలుగు నెలల తర్వాత మొక్కజొన్న కంకులను గ్రామస్తులందరూ మూకుమ్మడిగా మంటల్లో కాల్చుకు తిని దేశ్‌ముఖ్‌కు తగిన గుణపాఠం నేర్పారు. దీంతో ఐలమ్మ కుటుంబంపై మరింత పగ పెంచుకున్న దేశ్‌ముఖ్ అదను కోసం వేచి చూస్తున్నాడు.

ఐలమ్మ కుటుంబం కులవృత్తితోపాటు మల్లంపల్లి గ్రామానికి చెందిన కొండలరావుకు పాలకుర్తిలో ఉన్న వ్యవసాయ భూములను కౌలుకు తీసుకొని పంట పండించేది. పంట కోతకు వచ్చిన సమయంలో దేశ్‌ముఖ్ ఏజెంట్ శేషగిరిరావును రంగంలోకి దింపాడు. పొలం కోసుకురమ్మంటూ గూండాలను పురమాయించాడు. దీన్ని గ్రహించిన ఐలమ్మ ఆంధ్రమహాసభ కేంద్ర కమిటీకి తెలిపింది. దీంతో సంఘం నాయకులు భీమిరెడ్డి నరసింహారెడ్డి మరో 15 మందిని వెంటబెట్టుకుని వెళ్లి పొలం వద్ద మాటు వేశారు. ఇంతలో దేశ్‌ముఖ్ గూండాలు పంట కోసుకునేందుకు వచ్చారు. దీంతో సంఘం నాయకులు వారితో పోరాడుతూనే పంటను కోసి కట్టలు కట్టి ఐలమ్మ ఇంటికి చేర్చారు. దీంతో దేశ్‌ముఖ్ కోపంతో వారిపై కేసులు పెట్టాడు. పోలీసులు సంఘం నాయకులను, ఐలమ్మ కుటుంబీకులను అరెస్టు చేసి చిత్రహింసలకు గురిచేశారు. ఆమె భర్తను, కొడుకులను దేశ్‌ముఖ్, రజాకార్లు హింసించి చంపినా ఐలమ్మ చలించకుండా మొక్కవోని ధైర్యంతో సంఘం వెంట నడిచింది. ఆ పోరాటయోధురాలు 1985 సెప్టెంబర్ 10న తుదిశ్వాస విడిచింది.

# మొరాకోలో మృత్యుఘోష

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9: ఆఫ్రికా దేశమైన మొరాకోలో శుక్రవారం రాత్రి భారీ భూకంపం సంభవించింది. దేశంలోని మూడొంతుల ప్రాంతం భూకంప ప్రభావానికి గురైంది. ప్రముఖ పర్యాటక, చారిత్రక నగరం మరకేశ్‌తో పాటు పలు నగరాల్లో పెద్ద సంఖ్యలో భవనాలు నేలమట్టమయ్యాయి. శిథిలాల కింద చిక్కుకొని 1,037 మంది చనిపోయారు. 1,500 మందికి పైగా గాయపడ్డారు. వీరిలో చాలా మంది



పరిస్థితి విషమంగా ఉంది. మృతుల సంఖ్య ఇంకా పెరిగే ప్రమాదం ఉంది. భవనాలు కంపించడం, కూలిపోవడం, ప్రజలు భయంతో అరుస్తూ వీధుల్లోకి పరుగులు పెట్టడం, దట్టమైన దుమ్ము నుంచి కొందరు బయటకు వస్తున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. శిథిలాలు, మృతదేహాలు, క్షతగాత్రులు, ప్రజల హాహాకారాలతో మరకేశ్, అల్ హౌస్ నగరాల్లో భీతావహ పరిస్థితి నెలకొంది. భారత కాలమానం ప్రకారం శనివారం ఉదయం 3.40 గంటల సమయంలో ఈ భూకంపం సంభవించింది. మొరాకో ప్రజలు ఈ భూకంపంతోనే నిద్రలేచారు. చాలా మంది భూకంపం తర్వాత కూడా ఇండ్లలోకి వెళ్లడానికి భయపడ్డారు. తెల్లవారిన తర్వాత కూడా రోడ్లపైనే ఉండిపోయారు.

### ఆరు దశాబ్దాల్లోనే అతి తీవ్రమైనది

మరకేశ్ నగరానికి నైరుతి దిశగా 71 కిలోమీటర్ల దూరంలో అట్లాస్ పర్వత శ్రేణుల్లో భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు అధికారులు తెలిపారు. భూకంప కేంద్రం 18.5 కిలోమీటర్ల లోతులో ఉందని, భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 6.8గా నమోదైందని పేర్కొన్నారు. 19 నిమిషాల వ్యవధిలో రెండుసార్లు భూకంపం సంభవించినట్లు వారు వివరించారు. మొరాకోలో గడిచిన ఆరు దశాబ్దాల్లో ఇంత తీవ్రమైన భూకంపం సంభవించలేదని తెలిపారు. ఈ భూప్రకంపనల ప్రభావం మొరాకో పొరుగు దేశాలైన అల్జీరియా, పోర్చుగల్‌లోనూ కనిపించింది. భూకంపం కారణంగా మొరాకోలో 12వ శతాబ్దం నాటి ఓ మసీదు సహా పలు చారిత్రక కట్టడాలు ధ్వంసం అయ్యాయి. మరకేశ్ ఓల్డ్ సిటీ గోడలు దెబ్బతిన్నాయి. ఇది మొరాకో ప్రపంచ వారసత్వ కట్టడం. మరకేశ్ నగరం తీవ్రంగా దెబ్బతిన్నది. భారీ ఎత్తున ఆస్తి నష్టం సంభవించింది. చాలా ప్రావిన్సుల్లో ఆస్పత్రులు క్షతగాత్రులతో కిక్కిరిసిపోయాయి.

### సహాయ చర్యలకు ఇబ్బంది

భూకంప కేంద్రం ఉన్న అట్లాస్ పర్వతశ్రేణులు, ఆ చుట్టుపక్కల ఐదు ప్రావిన్సులో భారీగా ఆస్తి, ప్రాణనష్టం సంభవించింది. భవనాల శిథిలాలు రోడ్లపై పడిపోవడంతో సహాయ కార్యక్రమాలకు ఆటంకం కలుగుతోంది. భూకంప కేంద్రం ఉన్న చోట సహాయ చర్యలు చేపట్టడం చాలా ఇబ్బందిగా మారింది. మొరాకో సైన్యం, ఎమర్జెన్సీ సిబ్బంది రోడ్లపై శిథిలాలను తొలగిస్తూ.. క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలిస్తున్నారు. కుప్పకూలిన భవనాల కింద వందలామంది చిక్కుకున్నట్లు తెలుస్తోంది. మొరాకోకు సాయం చేయడానికి భారత్, తుర్కియే, జర్మనీ, ఫ్రాన్స్, రష్యా, ఉక్రెయిన్ సాయం పెంచాయి. సహాయ కార్యక్రమాల కోసం తమ గగనతలం ఉపయోగించుకోవాలని అల్జీరియా ప్రకటించింది. అయితే, మొరాకో ప్రభుత్వం అధికారికంగా విదేశీ సాయం కోరలేదు. విదేశీ సాయానికి మొరాకోలో ప్రభుత్వం అనుమతి తప్పనిసరి

### సమష్టిగా సాయం చేద్దాం: మోదీ

మొరాకోలో భూకంపంపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల పట్ల సంతాపం ప్రకటించారు. ఈ క్లిష్ట సమయంలో మొరాకో ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి భారత్ సిద్ధంగా ఉందని ప్రకటించారు. మొరాకోకు సమష్టిగా సాయం చేయాలని జీ20 ప్రారంభోపన్యాసంసలో కూడా మోదీ పిలుపునిచ్చారు. కాగా, ఈ ఏడాది ఫిబ్రవరిలో సంభవించిన వరుస భూకంపాలతో తుర్కియేలో దాదాపు 30వేల మంది చనిపోయిన సంగతి తెలిసిందే.

# జీ 20 పంతం.. ఉగ్రవాదం అంతం!

(మొదటి పేజీ తరువాయి)

చేసుకోవాలని పిలుపునిచ్చింది. మతపరంగా వ్యక్తులకు, చిహ్నాలకు, మతగ్రంథాలకు వ్యతిరేకంగా ఏ రకమైన విద్వేషాన్ని అయినా జీ 20 ఖండిస్తుందని ప్రకటించింది. మతపరమైన స్వేచ్ఛ, భావవ్యక్తీకరణ స్వేచ్ఛ, శాంతియుతంగా సమావేశం కావటం, సంఘాలు పెట్టుకునే హక్కు ఎంతో కీలకమైనవని, వాటిని బలోపేతం చేయటానికి కృషి చేస్తామని తెలిపింది. ఉన్నత ప్రమాణాలతో

కూడిన విద్యకు అత్యంత ప్రాధాన్యమిస్తామని, అందరికీ విద్య లభించటానికి చర్యలు తీసుకుంటామని పేర్కొంది. శిలాజ ఇంధనాలు, బొగ్గు వాడకాన్ని తగ్గించాలని చెబుతూనే ఆయా దేశాల ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో ఉంచుకోవాలని తెలియజేసింది. ఈ మేరకు ఢిల్లీలో జరుగుతున్న జీ 20 శిఖరాగ్ర సమావేశాల్లో శనివారం 'న్యూఢిల్లీ లీడర్స్ డిక్లరేషన్' పేరుతో ఒక ఉమ్మడి ప్రకటనను ఏకాభిప్రాయంతో ఆమోదించారు. ఉక్రెయిన్ సంక్షోభంపై జీ 20 సభ్యదేశాల మధ్య భిన్నాభిప్రాయాలు నెలకొన్న నేపథ్యంలో, ఈసారి ఉమ్మడి ప్రకటన ఉండకపోవచ్చన్న అనుమానాలు వ్యక్తమయ్యాయి. అయితే, ఉక్రెయిన్ సంక్షోభం తాలూకు పేరాను మార్చిన తర్వాత డిక్లరేషన్ ఆమోదం పొందింది. దీనిని భారత్ జీ 20 సారథ్యానికి దక్కిన విజయంగా ప్రధాని మోదీ అభివర్ణించారు.

'అంతర్జాతీయ శాంతికి, భద్రతకు అత్యంత తీవ్రమైన ముప్పుగా పరిణమించిన అంశాల్లో ఉగ్రవాదం ఒకటి. జాతివిద్వేషం, వర్ణం, అసహనం.. ఇలా ఏ రూపంలో, ఏ పేరుతో ఉన్నా ఉగ్రవాదాన్ని ఖండిస్తున్నాం. అన్ని మతాలు శాంతికి కట్టుబడి ఉంటాయన్న వాస్తవాన్ని గుర్తిస్తూనే మతం పేరుతో, మత విశ్వాసాల పేరుతో ఉన్న ఉగ్రవాదాన్నీ ఖండిస్తున్నాం. అంతర్జాతీయ చట్టాల ఆధారంగా ఒక సమగ్రమైన వ్యూహంతో ఉగ్రవాదంపై గట్టి చర్యలు చేపట్టాలి. ఉగ్రవాదానికి ఆర్థిక, వస్తుపరమైన, రాజకీయ మద్దతు లేకుండా చూడాలి. ఉగ్రవాద సంస్థలకు ఆశ్రయం ఇవ్వరాదు.

మతపరంగా వ్యక్తులకు, చిహ్నాలకు, మత గ్రంథాలకు వ్యతిరేకంగా ఏ రకమైన విద్వేషాన్ని అయినా జీ 20 వ్యతిరేకిస్తుంది. మతపరమైన స్వేచ్ఛ, భావవ్యక్తీకరణ స్వేచ్ఛ, శాంతియుతంగా సమావేశం కావటం, సంఘాలు పెట్టుకునే హక్కు పరస్పరం ఆధారపడిన అంశాలేకాకుండా, అవి పరస్పరం బలోపేతం చేసుకుంటాయి. మతం లేదా విశ్వాసాల ఆధారంగా ఉండే విద్వేషాన్ని, అసహనాన్ని ఎదుర్కోవటంలో ఈ హక్కులు కీలకమైన పాత్ర పోషిస్తాయి. అవినీతిపై జీ 20 రాజీలేని వైఖరిని చూపుతుంది. దీనికోసం మూడు సూత్రాలను ఆమోదిస్తోంది. 1. అవినీతిపై పోరాటంలో భాగంగా దర్యాప్తు సంస్థల మధ్య అంతర్జాతీయ సహకారాన్ని, సమాచార మార్పిడిని బలోపేతం చేయాలి. 2. అక్రమాస్తుల స్వాధీన ప్రక్రియలను పటిష్ఠపరచాలి. 3. అవినీతిని నిరోధించే బాధ్యతల్లో ఉన్న ప్రభుత్వ సంస్థల, అధికారుల సామర్థ్యాన్ని, అంకితభావాన్ని పెంపొందించాలి. నేరస్థులు పోగు చేసుకున్న సంపదను స్వాధీనం చేసుకొని, సంబంధిత బాధితులకు, దేశాలకు ఆ సంపదను అప్పగించటానికి జరిగే ప్రయత్నాలకు జీ 20 మద్దతిస్తుంది. వాతావరణ మార్పుల ప్రభావం ప్రపంచవ్యాప్తంగా మహిళలపై ఎక్కువగా పడుతున్న నేపథ్యంలో, లింగసమానత్వం కేంద్రంగా వాతావరణ మార్పులపై జీ 20 కార్యాచరణ చేపట్టాలని నిర్ణయించింది.

# అరెస్ట్.. హైటెన్షన్

(మొదటి పేజీ తరువాయి)

ఆర్‌కే ఫంక్షన్ హాల్‌వద్దకు చేరుకున్నారు. అనంతపురం, కర్నూలు, నంద్యాల జిల్లాల నుంచి తరలించిన దాదాపు 900మంది పోలీసులను ఫంక్షన్ హాల్ చుట్టూ మోహరించారు. సీఐడీ అధికారులు అక్కడికి చేరుకోగానే నంద్యాల ఎస్పీ రఘువీర్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు అక్కడున్న టీడీపీ శ్రేణులను చెదరగొట్టారు. ఆర్‌కే ఫంక్షన్ హాల్‌ను పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకున్నారు. తమ నాయకుడిని ఏ కేసులో అరెస్టు చేయడానికి వచ్చారో తెలపాలంటూ టీడీపీ నేతలు డిమాండ్ చేశారు. నోటీసులు తీసుకునే వ్యక్తి లేదా వారి కుటుంబ సభ్యులకు మాత్రమే విషయాన్ని తెలియజేస్తామని, మిగతావారికి చెప్పాల్సిన అవసరం లేదని అధికారులు సమాధానమిచ్చారు. చంద్రబాబును అర్ధరాత్రి అరెస్టు చేసి తీసుకువెళ్లేందుకు ప్రయత్నించారు. టీడీపీ నాయకులు అడ్డుపడటంతో.. ఓ దశలో చంద్రబాబు బస చేసిన బస్సును లాక్కెళతామని హెచ్చరించారు. నిద్రపోతున్న చంద్రబాబును నిద్రలేపి అరెస్టు చేయాలని బస్సు డోర్‌పై తట్టారు. కానీ... ఎన్ఎస్‌జీ కమెండోలు జోక్యం చేసుకుని జెడ్ ప్లస్ కేటగిరి భద్రత ఉన్న వ్యక్తిని ఇలా అర్ధరాత్రి నిద్రలేపడానికి వీల్లేదని, తెల్లారే వరకు వేచి ఉండాల్సిందేనని తేల్చిచెప్పడంతో వెనక్కి తగ్గారు. అరెస్టు చేయడానికి అర్ధరాత్రి ఎందుకు ఎందుకు వచ్చారని టీడీపీ తరఫు లాయర్లు ప్రశ్నించగా.. నంద్యాలలోని మార్కెట్‌ను పరిశీలించే నెపంతో చంద్రబాబు తప్పించుకోబోతున్నారన్న సమాచారం తమకు ఉందని వింత సమాధానం చెప్పారు. తమ విధులకు అడ్డు వస్తున్నారనే కారణంతో ఉదయం 5గంటల సమయంలో మాజీ మంత్రులు అఖిలప్రియ, కాలువ శ్రీనివాసులు, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి తదిరులను అరెస్ట్ చేశారు. మీడియా ప్రతినిధులపైనా పోలీసులు జులుం ప్రదర్శించారు. ఫంక్షన్ హాల్ నుంచి ఏబీఎన్-ఆంధ్రజ్యోతి మీడియా ప్రతినిధి బయటకు గెంటేసి గేట్లు వేసేశారు.

### పదేపదే తలుపు తట్టి...

తెల్లవారుజామున 5:10గంటలకు చంద్రబాబు బస చేసిన బస్సు తలుపును సీఐడీ అధికారులు తట్టారు. ఆయన నిద్రలేవకపోవడంతో 5.30 గంటలకు మరోసారి తలుపు తట్టారు. 5:45 గంటలకు చంద్రబాబు డోర్ తెరిచారు. అయితే అధికారులు బస్సులోనికి వెళ్లే సాహసం చేయలేకపోయారు. ఆయన అనుమతిస్తే బస్సులోకి వచ్చి విషయం చెబుతామని చెప్పారు. తానేమీ తప్పు చేయలేదని, బయటకు వచ్చి మాట్లాడతానని చెప్పి చంద్రబాబు లోనికి వెళ్లిపోయారు. 6గంటల సమయం లో బయటకు వచ్చారు. సీఐడీ, పోలీసు అధికారులు ఆయనతో మాట్లాడారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్ట్ చేస్తున్నామని నోటీసులు ఇచ్చారు.

# బీఆర్ఎస్, బీజేపీ ఆటలిక సాగవు

(మొదటి పేజీ తరువాయి)

డిఫెన్స్ అధికారులను అడిగామని తెలిపారు. కానీ, బీజేపీ, బీఆర్ఎస్ కుట్ర చేసి పరేడ్ గ్రౌండ్‌ను కాంగ్రెసకు ఇవ్వకుండా చేశాయని ఆరోపించారు. గచ్చిబౌలి స్టేడియాన్ని అడిగితే రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఇవ్వలేదని, తుక్కుగూడలోని ఖాళీ స్థలంలో నిర్వహించాలనుకుంటే.. అందుఉ దేవాదాయ భూములు ఉన్నాయని అనుమతి నిరాకరించారని తెలిపారు. కాంగ్రెస్ సభ జరిగితే బీఆర్ఎస్

పతనం ఖాయమని దేవుడిని అడ్డుపెట్టుకుని అనుమతి రాకుండా చేశారని మండిపడ్డారు. అయినా తుక్కుగూడ రైతులు ముందుకొచ్చి కాంగ్రెస్ సభకు భూములు ఇచ్చారని తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసికట్టుగా ఎన్ని కుట్రలు చేసినా సోనియా సభను విజయవంతం చేసేవరకు కాంగ్రెస్ కార్యకర్తలు నిద్రపోరని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీ వస్తుం టే.. ప్రభుత్వం సహకరించి విజ్ఞత ప్రదర్శించాల్సిందని, కానీ.. దురదృష్టవశాత్తు విజ్ఞత, విజ్ఞానం కేసీఆర్‌కు లేవని రేవంత్ విమర్శించారు. చివరకు సీడబ్ల్యూసీ సమావేశాలకు తాము ఒక హోటల్ మాట్లాడుకుంటే.. మంత్రి కేటీఆర్ ఆ హోటల్ వాళ్లను బెదిరించి కాంగ్రెసకు ఇవ్వొద్దని చెప్పారని తెలిపారు. ఇవేం చిల్లర రాజకీయాలని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ సమాజం అంతా గమనిస్తోందని, అధికారం ఉందని అణచివేస్తామనుకుంటే ఆటలు సాగవని హెచ్చరించారు.

### కేసీఆర్ రూ.లక్ష కోట్ల దోపిడీ..

రాష్ట్రంలో సీఎం కేసీఆర్ రూ.లక్ష కోట్ల దోపిడీకి పాల్పడ్డారని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. రజాకార్లు కూడా ఇంత దోపిడీకి, విధ్వంసానికి పాల్పడలేదన్నారు. కాంగ్రెస్‌పై బీజేపీ, బీ ఆర్ఎస్ కలిసి చేస్తున్న కుట్రలను తిప్పికొడుతూ వచ్చే ఎన్నికల్లో అధికారం సాధిద్దామని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జిల్లా, మండల, బ్లాక్ అధ్యక్షులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రానున్న వంద రోజుల పాటు పార్టీ కోసం, రాష్ట్ర పునర్నిర్మాణం కోసం కేటాయిం చాలని, అయ్యప్ప, శివ మాలధారణలా సోనియమ్మ మాల వేసుకుని కాంగ్రెస్ దీక్ష చేపట్టి కష్టపడాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎన్నికల్లో కీలకంగా వ్యవహరించేది బూత్ లెవెల్ ఏజెంట్ అని, కాంగ్రెస్ జెండాను మోసే నిఖార్సైన కార్యకర్తలను బూత్ లెవెల్ ఏజెంట్లుగా నియమించుకుందామన్నారు. ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా తెలంగాణలో 43 లక్షల డిజిటల్ మెంబర్‌షిప్ చేసుకున్నామని, 90 లక్షల ఓట్లు తెచ్చుకుంటే రాష్ట్రంలో 90 సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. వక్ఫ భూమిలో ఎంఐఎం సభకు అనుమతి ఇచ్చి.. తుక్కుగూడలోని దేవాదాయ శాఖ భూమిలో కాంగ్రెస్ సభకు అనుమతి ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. దేవుడి భూమి అనే సాకుతో అనుమతి నిరాకరించినా ఆ దేవుడే తమకు దారి చూపారని తెలిపారు.

# గల్ఫ్ కార్మిక కుటుంబాలకు అండగా బీజేపీ ఎన్నారై సెల్

**టీ బీజేపీ ఎన్నారై సెల్, మిడిలిస్ట్ కన్వీనర్ డాక్టర్ నరేంద్ర పన్నీరు.**

**గల్ఫ్ కార్మిక కుటుంబాలను కలిసిన ఎన్నారై సెల్ నాయకులు**



**జగిత్యాల, సమ సమాజం:** గల్ఫ్ కార్మిక కుటుంబాలకు బీజేపీ ఎన్నారై సెల్ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలంగాణ బీజేపీ ఎన్నారై సెల్, మిడిలిస్ట్ కన్వీనర్ డాక్టర్ నరేంద్ర పన్నీరు అన్నారు. గల్ఫ్ జేఏసీ నాయకులు, తెలంగాణ బిజెపి ఎన్నారై సెల్ గల్ఫ్,మిడిల్ ఈస్ట్ కన్వీనర్ నరేంద్ర పన్నీరు లు సంయుక్తంగా శనివారం జగిత్యాల జిల్లా వివిరావుపేట్ గ్రామంలోని గల్ఫ్ కార్మికుల కుటుంబాలను ఆత్మీయంగా కలిశారు. ఈ సందర్భంగా వారు గల్ఫ్ కుటుంబ సభ్యుల యోగ,క్షేమాలు తెలుసుకొని ఎన్నారై పాలసి, గల్ఫ్ బోర్డ్ యొక్క ఆవశ్యకతను వివరించారు. గల్ఫ్ కార్మికుల కుటుంబ సభ్యులకు భారత రాజ్యాంగం లోని ముఖ్యాంశాల పుస్తకాన్ని అందజేశారు. అనంతరం గల్ఫ్ జేఏసీ నాయకులు, బిజెపి ఎన్నారై సెల్ పెనుకుల అశోక్ తో గోదావరి ఒడ్డున ఉన్న గంగమ్మ తల్లి దేవాలయంకు వెళ్లి గంగమ్మ తల్లి దర్శించుకున్నారు. అనంతరం గల్ఫ్ కార్మిక నేత నరేంద్రను గ్రామస్తులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీర్పూర్ మండల ఓబీసీ అధ్యక్షుడు బసవరాజుల సంతోష్, మండల ఉపాధ్యక్షుడు గోస్కుల రాకేష్, పెనుకుల రమేష్, పెసల రమేష్, మిణుగు రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# "ఎమ్మెల్యే"ల బంధుగా మారిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు

▸▸ "దళిత బంధు"కు పారదర్శకత వర్తించదా... ▸▸ మంత్రి కేటీఆర్ సమాధానం చెప్పాలి ▸▸ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విమర్శ



**జగిత్యాల, సమ సమాజం:** గృహాలక్ష్మి, బీసీ , మైనార్టీ , దళిత బంధు అనే ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎమ్మెల్యేల బంధుగా మారిందని మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ,కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. కేవలం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకే కాకుండా కంప్యూటర్ ఆధారిత అర్హుల ఎంపిక అన్ని పథకాలకు వర్తింపజేయాలని జీవన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాబోయే ఎన్నికల లోపే దళిత బంధు గ్రౌండింగ్ చేయకుండ దళితులను ఓటు అడిగే నైతిక హక్కు లేదని విమర్శించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో శనివారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ డబుల్ బెడ్ రూం లబ్దిదారుల ఎంపికలో ప్రజా ప్రతినిధుల జోక్యం లేకుండ, అవినీతికి తావులేకుండ పారదర్శకత కోసం కంప్యూటర్ ఆధారంగా అర్హులను ఎంపిక చేస్తున్నామని చెబుతున్న మంత్రి కేటీఆర్ పారదర్శకత కేవలం డబుల్ బెడ్ రూం పథకానికేనా..అన్ని సంక్షేమ పథకాలకు వర్తిస్తుందా లేదా అనేది మంత్రి సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ పాలనలో అర్హులందరికి ఇళ్ల కేటాయింపు, స్థల సేకరణ చేపట్టామని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత డబుల్ బెడ్ రూం పథకం కనుమరుగైందని, ప్రస్తుతం పంపిణీ చేస్తున్న డబుల్ బెడ్ రూం ఇళ్లు బీఆర్ఎస్ మొదటి సారి అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్మించినవేనన్నారు. ఇంటి నిర్మాణ వ్యయం పదేళ్లలో రెట్టింపు కాగా, స్వంత స్థలాల్లో ఇళ్ల నిర్మాణం పేరిట రూ. 5 లక్షల ఆర్థిక సాయాన్ని రూ. 3లక్షలకు కుదించారనీ విమర్శించారు. 2022-23లో స్వంత స్థలాల్లో ఇళ్ల నిర్మాణం కోసం ప్రతి నియోజకవర్గంలో 3000 ఇళ్ల నిర్మాణం కోసం రూ.12 వేల కోట్లు కేటాయించి, బడ్జెట్లో ఆమోదించినా ఒక్క ఇల్లు నిర్మించక రూపాయి కూడా ఖర్చు చేయలేదని జీవన్ రెడ్డి విమర్శించారు. అలాగే 2023-24లో సైతం మరోమారు స్వంత స్థలాల్లో ఇళ్లు నిర్మించుకునే వారి కోసం రూ.12 వేల కోట్లు కేటాయించినా, ఆచరణ ప్రక్రియ ప్రారంభం కాలేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం అత్యధికంగా దగా చేయబడింది దళిత సమాజమేనని ఆయన పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ దళితులకు విద్యా, ఉద్యోగాలలో రిజర్వేషన్ తోపాటు జనాభా ప్రాతిపదికన సంక్షేమ పథకాల్లో సైతం నిధులు కేటాయించాలని పేర్కొన్నారని ఈ మేరకు దళితుల సంక్షేమం కోసం నిధులు కేటాయించి, బడ్జెట్లో ఆమోదించిన రూ.40వేల కోట్ల నిధులను వెచ్చించకుండ దళితుల హక్కులు కాలరాశారని విమర్శించారు. దళితబంధు పథకం అర్హుల ఎంపిక ప్రక్రియలో కలెక్టర్ తోపాటు ప్రజాప్రతినిధులని పేర్కొంటూ ఉత్తర్వులు జారీ చేసి రెండున్నర నెలలు గుడుస్తున్నా ఇంకా స్పష్టత ఇవ్వడం లేదన్నారు. ప్రజాప్రతినిధులు అంటే ఎమ్మెల్యేనా.. ఎంపీయా.. సర్పంచా ఎవరో చెప్పాలని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. దళిత బంధు అర్హుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించేలా దరఖాస్తులు ఎక్కడ స్వీకరిస్తారని గ్రామ సభ ఏర్పాటు చేసి అర్హులను ఎంపిక చేస్తారా ఎంపిక ప్రక్రియలో జిల్లా కలెక్టర్ పాత్ర ఏమిటీ వంటి అంశాలపై కలెక్టర్ పత్రికాముఖంగా ప్రకటన చేయాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కోరారు. దళిత బంధు ఎంపికలో వితంతువులు, ఒంటరి మహిళలకు, ఇప్పటి వరకు లబ్ధి పొందని కుటుంబానికి ప్రాధాన్యం ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. ఎస్సీ , బీసీ , మైనార్టీ సెల్ స్వయం ఉపాధి పథకాలకు నిధులు మంజూరు చేయడం నిలిపివేశారని ఆరోపించారు. సంక్షేమ పథకం కావాలంటే అర్హులు ఎమ్మెల్యే చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తోందని ఎద్దేవా చేస్తూనే ఇదేనా పారదర్శకత ఇదేనా ప్రజాస్వామ్యం.. బీసీ బంధు, మైనార్టీ బంధుకు పారదర్శకత వర్తించదా అని జీవన్ రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీశారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని సంక్షేమ పథకాలకు అర్హుల ఎంపిక కోసం ప్రజా ప్రతినిధుల జోక్యం లేకుండా కంప్యూటర్ ఆధారిత ఎంపిక చేపట్టాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీసీసీ ప్రచార కమిటీ కార్యవర్గ సభ్యులు బండ శంకర్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దర రమేశ్ బాబు, కాంగ్రెస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు బొల్లి శేఖర్, సీనియర్ నాయకులు తాటిపర్తి దేవేందర్రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లెపల్లి దుర్గయ్య, కౌన్సిలర్ నక్క జీవన్, కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు సిరాజుద్దీన్ మన్సూర్, నాయకులు దాసరి సతీశ్, నక్క రమేశ్, దులూరి సాయి, చందా రాధాకిషన్,మహిపాల్ , కాంగ్రెస్ పార్టీ జగిత్యాల రూరల్ మండలాధ్యక్షుడు జున్ను రాజేందర్, బందారు స్వామి, జిల్లా మత్స్యశాఖ విభాగం అధ్యక్షుడు తోపారపు రజనీకాంత్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గుండా మధు పాల్గొన్నారు.

# సంక్షేమ రాజ్యం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

**టీపీసీసీ ఎన్నారై సెల్ కన్వీనర్ డాక్టర్ యర్రంరెడ్డి తిరుపతి రెడ్డి.**



**తొర్రూరు సమ సమాజం:** సంక్షేమ రాజ్యం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని టీపీసీసీ ఎన్నారై సెల్ కన్వీనర్ డాక్టర్ యర్రంరెడ్డి తిరుపతి రెడ్డి అన్నారు. శనివారం తొర్రూరు మండల యూత్ కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ ఎన్నారై సెల్ కన్వీనర్ డాక్టర్ యర్రంరెడ్డి తిరుపతి రెడ్డిని స్థానిక విశ్రాంతి భవనంలో మర్యాద పూర్వకంగా కలిసి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ యర్ర%శీ%రెడ్డి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పేదలకు న్యాయం జరగడంతో పాటు సంక్షేమ పథకాలు అందాయని, ఆనాటి సంక్షేమ పథకాలు పేదలకు అందాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని గుర్తు చేశారు. మీ వెంటే నేను వెన్నంటి ఉంటూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. రానున్న ఎన్నికల్లో పాలకుర్తిలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడానికి యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కృషి చేయాలని కోరారు. పాలకుర్తి ఎమ్మెల్యే టికెట్ తనకే వస్తుందని, ఎవరికైనా ఏ సమస్య వచ్చిన నా దృష్టికి తీసుకురావాలని సూచించారు. నేను రైతు కుటుంబం నుంచి వచ్చిన వాడినని ప్రజల కష్టం ఏమిటో నాకు తెలుసని నా జీవితం పూర్తిగా పాలకుర్తి ప్రజలకు అంకితమని అన్నారు. అధిష్టానం ఎవరికీ టికెట్ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కలిసి పనిచేస్తామని, పాలకుర్తిలో మంత్రి ఎర్రబెల్లిని ఓడించడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. పాలకుర్తిలో ఓడిన, గెలిచిన నిత్యం పాలకుర్తి ప్రజల వెంటే ఉంటానని హామీ ఇచ్చారు.

# మాజీ సర్పంచులడిమాండ్లను పరిష్కరించాలి

**మాజీ సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు మచ్చ నారాయణ**

**జగిత్యాల,సమ సమాజం:** గ్రామలాభివృద్ధే ధ్యేయంగా పనిచేసిన మాజీ సర్పంచుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని జగిత్యాల జిల్లా మాజీ సర్పంచులు కోరుతున్నారు. ఏ రాజకీయ పార్టీ మద్దతు తెలిపినా రాబోయే ఎన్నికల్లో మా సపోర్ట్ ఉంటుందని జగిత్యాల జిల్లా మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు మచ్చ నారాయణ అన్ని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు. మాజీ సర్పంచ్ ల డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జగిత్యాల ఆర్డీఓ కార్యాలయం ముందు మచ్చ నారాయణ ఆధ్వర్యంలో 6 రోజులుగా మాజీ సర్పంచులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా శనివారం మచ్చ నారాయణ మాట్లాడుతూ ఎంపీ, ఎమ్మెల్యే, ఇతర చట్ట సభలకు ప్రాతినిధ్యం వహించి న మాజీలు ఇస్తున్న పెన్షన్ సదుపాయాన్ని మాజీ సర్పంచులకు 10 వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మాజీ సర్పంచులో నిరుపేదలైన వారికి డబుల్ బెడ్ రూమ్ లు ఇవ్వాలని, హెల్త్ కార్డులు,ప్రమాద భీమా, భూమి లేని పేద మాజీ సర్పంచులకు 2 ఎకరాల భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర మాజీ సర్పంచుల సంక్షేమం కోసం100 కోట్ల నిధులు కేటాయించాలని,ప్రతి జిల్లా కేంద్రంలో కమ్యూనిటీ భవనం ఏర్పాటు చేయాలన్నారు. సర్పంచులు మృతి చెందితే ప్రభుత్వమే అధికార లాంఛనాలతో అంత్యక్రియలు జరిపి,5 లక్షల ఆర్థిక సాయమందించాలని నారాయణ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మా డిమాండ్లు నెరవేరేవరకు దీక్షలు కొనసాగిస్తామని చెప్పారు. దీక్షలో దుమ్మని బాల ముకుందం, పెంబి పెద్ద మల్లయ్య, ఎం.డి. సలిమ్, పుదరినర్సయ్య, జలపతి రెడ్డి , రాజ గంగారాం,మిట్టపెల్లి మోహన్ రెడ్డి, మామిడాల గంగాధర్, కొండ్ర గంగధర్ , నల్ల భూమరెడ్డి , బలుమూరి నరాయణ రావు తదితరులు పాల్గొన్నారు.



# పంచాయతీరాజ్ శాఖ ఉప కార్యనిర్వాహక ఇంజనీరింగ్ కార్యాలయాన్ని ప్రారంభించారు.



**సెప్టెంబర్ 9 వికారాబాద్ సమ సమాజం:** శనివారం నాడు తెలంగాణ రాష్ట్ర భూగర్భ గనులు, పౌర సంబంధాలు మరియు సమాచార శాఖ మాత్యులు గౌరవ పట్నం మహేందర్ రెడ్డి గారు, వికారాబాద్ జిల్లా, BRS పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ గారు, పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి గారు, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య గారు వికారాబాద్ జిల్లా కేంద్రంలోని మంజూరైన పంచాయతీరాజ్ శాఖ ఉప కార్యనిర్వాహక ఇంజనీరింగ్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఔరేక్ బార్ గరీబోంక గులాబీ సర్కార్:

## వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ గారు



శనివారం నాడు వికారాబాద్ జిల్లా, BRS పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ గారి సమక్షంలో మర్పల్లి మండలం పరిధిలోని షాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శివాజీ, వకీల్, శ్రీనివాస్, దశరథ్ మర్పల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పాలద్ పైల్వాన్, షేరా?న్ పైల్వాన్, మహబూబ్ పైల్వాన్, అబ్బాస్ అలీ పైల్వాన్, సాబీర్ పైల్వాన్ వారి అనుచరులు మొత్తం కాంగ్రెస్ పార్టీ నుండి 80 మంది BRS పార్టీలో చేరారు. ఎమ్మెల్యే గారు BRS పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తూ... వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడుగా బొల్లెపల్లి లక్ష్మణ్ గౌడ్



సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడిగా పుట్టపాక గ్రామానికి చెందిన బొల్లెపల్లి లక్ష్మణ్ గౌడ్ ని యమించడం జరిగింది. ఈ నియామక పత్రాన్ని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ చేతులమీదుగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా బొల్లెపల్లి లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జాజుల శ్రీనివాస్ గౌడ్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షులు వీరమల్ల కార్తీక్ గౌడ్ , బీసీ సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు దూసరి వెంకటేశం , బీసీ యువజన సంఘం మండల అధ్యక్షులు కొప్పు రామకృష్ణ , బీసీ మహిళ మండల అధ్యక్షురాలు చరక సత్తమ్మ , కొత్త భాను , రావిరాల లోకేష్ , గూడ పవన్ , గజం సునీల్ , గజం దశరథ , గజం ప్రభు , కర్నాటి అశోక్ తదితరులు పాల్గొన్నారు ఇట్లు మీ... బొల్లెపల్లి లక్ష్మణ్ గౌడ్ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు

# తెలంగాణ ప్రభుత్వంలో అందరికీ గుర్తింపు





**సెప్టెంబర్ 9 వికారాబాద్ సమ సమాజం:** శనివారం నాడు తెలంగాణ రాష్ట్ర భూగర్భ గనులు, పౌర సంబంధాలు మరియు సమాచార శాఖ మాత్యులు గౌరవ పట్నం మహేందర్ రెడ్డి గారు, చేవెళ్ల ఎంపీ గౌరవ డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి గారు, వికారాబాద్ జిల్లా, %దీ=ూ% పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ గారు, పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి గారు, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య గారు మరియు తాండూర్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి గారు వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 309 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేస్తూ... నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బిజెపి పార్టీలను వీడి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన బొల్లేపల్లి గ్రామ యువకులు



**సెప్టెంబర్ సమ సమాజం:** హైదరాబాదులో గల ఎమ్మెల్యే గారి కార్యాలయంలో ఈరోజు ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై భువనగిరి శాసన సభ్యులు గౌ!! శ్రీ పైళ్ళ శేఖర్ రెడ్డి గారు చేస్తున్న అభివృద్ధిని చూసి భువనగిరి మండలం బొల్లేపల్లిగ్రామ యువకులు 30 మంది మండలపార్టీ అధ్యక్షులు జనగాం పాండు గారి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పైళ్ళశేఖర్ రెడ్డి గారి చేతుల మీదుగా గులాబీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు బల్గూరి మధుసూదన్ రెడ్డి గారు, సందెల సుధాకర్, జక్క రాఘవేందర్ రెడ్డి, కస్తూరి పాండు, ర్యాకల శ్రీనివాస్, వనం రమేష్ సీనియర్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం - ఎమ్మెల్యే మాణిక్ రావు



**జహీరాబాద్ సమ సమాజం:** మోగుడంపల్లి మండలం, జాడిమల్కపూర్ గ్రామానికి చెందిన ఏర్రగొల్ల కిష్టమ్మ %ఎ/శీ% శ్రీనివాస్ యాదవ్ కు మంజూరు అయిన ?.48,000/- రూపాయల విలువ గల సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను లిజహీరాబాద్ శాసనసభ్యులు శ్రీ కొనింటి మాణిక్ రావు ఈరోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, సుందరి శ్రీధర్ రెడ్డీ, ఆత్మ డైరెక్టర్ పరుశురాం నాయకులు వెంకట్ రెడ్డీ, రాజు యాదవ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో జీపి కార్మికుడు



**డోర్నకల్ ( దంతాలపల్లి) సమ సమాజం:** మండలంలోని బొట్లడ గ్రామానికి చెందిన రాంపాక వీరయ్య (65) శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు వీరయ్య గత కొన్ని సంవత్సరాల నుండి గ్రామంలో నీటికారీగా పనిచేస్తున్నాడు వీరి కుటుంబానికి గ్రామ పంచాయతీ సిబ్బందితోపాటు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు విలేకరులు పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో జుజ్జురి వెంకన్న కర్ణాకర్ రవి ఐలయ్య రమేష్ విజయ్ పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం

**మహేశ్వరం సమ సమాజం:** బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లోని బాలాపూర్ లోని అంగన్ వాడి కేంద్రంలో పోషణ మాసం అనే కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకోసం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మరియు మేయర్ చిగిరింత పారిజాత నర్సింహ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారంతో పాటు ఆహార నియమాలు పాటిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అప్పుడే తల్లి బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్లు బండారి మనోహర్, ఎర్ర జైహింద్, అంగన్ వాడి కేంద్ర సిబ్బంది హేమలత, జయమ్మ, రాజమణి, జానకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళర్పించిన బి. ఆర్.ఎస్ నాయకులు

**అడ్డగూడూర్ సమ సమాజం:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగుడూర్ మండలం గోవిందాపురం గ్రామ నివాసి తోటకూర సోమయ్య వయస్సు 45 గుండెపోటు తో అకాల మరణాన్ని చింతిస్తూ వారి పార్థివ దేహాని కి పూలమాల వేసినివాళర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన అడ్డగుడూర్ సర్పంచ్ బాలెంల త్రివేణి దుర్గయ్య వారి తో పాటు అడ్డగుడూర్ మండల లి%దీ=వా% యువ నాయకులు బాలెంల నరేందర్ మండల సీనియర్ నాయకలు అలువాల శంకర్ %వాజ% సెల్ పట్టణ శాఖ అధ్యక్షుడు బాలెంల నరేష్ %దీ=చా% సంయుక్త కార్యదర్శి పయ్యావుల మచ్చగిరి తదితరులు పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు

# ఎన్.హెచ్.ఎం స్కీం ఉద్యోగులను ఎలాంటి షరతులు లేకుండా పర్మినెంట్ చేయాలి

**ఎన్.హెచ్.ఎం.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామా రాజేష్ ఖన్నా**




**వరంగల్ సెప్టెంబర్ 9: సమ సమాజం:** రాష్ట్రం సాధనలో అత్యంత కీలకపాత్ర పోషించిన ఎన్.హెచ్.ఎం. ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని లేనిపక్షంలో ఈనెల 12వ తేదీన డీ.హెచ్. కార్యాలయము ముందు మహా ధర్నా అని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నరపు రమేష్ తెలిపారు. ఉద్యోగులపై సవతి తల్లి ప్రేమ సరికాదని అన్నారు. కేసీఆర్ ఎన్నికల్లో చెప్పినట్టు కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ సిబ్బందిని ఎలాంటి షరతులు లేకుండా పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. 10 వ రోజు సందర్భంగా పోచమ్ మైదాన్ ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్.హెచ్.ఎం.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామా రాజేష్ ఖన్నా మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కేసీఆర్ కాంట్రాక్టు కార్మికులందరినీ రెగ్యులర్ చేస్తానని చెప్పి దశాబ్దకాలం పూర్తవుతున్న ఒక్క ఉద్యోగిని కూడా పర్మినెంట్ చేయలేదని అన్నారు. సుమారుగా 15,000 మంది ఉద్యోగులు గత 24 సంవత్సరాలు నుండి పనిచేస్తూ చాలీచాలని వేతనాలు తీసుకుంటూ పేద బడుగు బలహీన వర్గాలకు వైద్యం అందించడంలో, వారి ప్రాణాలను కాపాడడంలో అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో చెప్పినట్టు ఎన్.హెచ్.ఎం. స్కీం లో పనిచేస్తున్న ఉద్యోగులందర్నీ ఎలాంటి షరతులు లేకుండా రెగ్యులర్ చేయాలని, అప్పటివరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఏరియార్స్ చెల్లించాలని అన్నారు. ఇన్సూరెన్స్ 10 లక్షలు కల్పించాలని, మరణించిన వారికి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎన్.హెచ్.ఎం. కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి దామర కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి యాకూబ్, ప్రజా నాట్యమండలి జిల్లా నాయకులు బోళ్ల వసంత, కుంట శాంతి, ఎన్. హెచ్.ఎం. రాష్ట్ర నాయకులూ సరిత, జిల్లా నాయకులూ మార్క రాజేష్ గౌడ్ , బి. అనూష , ఉష ప్రియా , సుమ , దిలీప్ కుమార్ ప్రేమలతా, కుమార్ సరస్వతి , జ్యోతి ,హారిక చైతన్య, అనిల్ , విజేత, అరుణ , లావణ్య , ఓ.సందీప్ కుమార్ , రమాదేవి , మానస , రాజేష్ , కళ్యాణి , రమేష్ సరోజ , విజయ్ నాయక్ రాకేష్ , సుజాత ,రజిత బీ.జ్యోతి , సింధూజ కళ్యాణి , సుష్మ , రాకేష్ , బైరి అశోక్ , చైతన్య , చిరంజీవి , పీ.శ్రీధర్ ఎం.అనూష ,మౌనిక , ఎం.శ్రీనివాస్ బాబు , నూకల అంజయ్య , కుమార్ , సతీష్ కుమార్ , అభిషేక్ , డీ.మాధవ్ రావు , శ్రీనివాస్ , బండి రాజేష్ , లావణ్య , జ్యోష్న , శైలజ , మంజుల , సుజాత , శోభరాణి , రజియా, స్వప్న , కృష్ణవేణి , వెంకటేష్ , విజయ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

**భారీ బందోబస్తు నడుమ నిమజ్జనానికి కట్టుదిట్టమైన భద్రతా: సీపీ డి ఎస్ చౌహాన్ ఐపీఎస్**

**భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులతో రాచకొండ సీపీ సమన్వయ సమావేశం**



**హైదరాబాద్ సెప్టెంబర్ 9సమ సమాజం:** ఈ నెల 18వ తేదీన ప్రారంభం కానున్న గణేశ్ ఉత్సవాలకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లపై రాచకొండ పోలీస్ కమీషనర్ శ్రీ డిఎస్ చౌహాన్, ఐపీఎస్., భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులతో నెరెడ్ మెట్ లోని కమిషనర్ కార్యాలయంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ, గణేష్ నిమజ్జనం ప్రణాళిక ప్రకారం జరిగేలా చూడాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని పోలీసు శాఖ కృషి చేస్తోందని, అందుకు ఉత్సవ కమిటీల నిర్వాహకులు కూడా సహకరించాలని తెలిపారు. గణేష్ శోభాయాత్రలో ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా నిర్వహించడానికి పోలీసులతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో జరుపుకొనే అతి పెద్ద ఉత్సవాల్లో ఒకటైన గణేష్ వేడుకలను ప్రజలు శాంతియుతంగా, ఘనంగా జరుపుకోవాలన్నారు. మండపాల్లో డిజె ఏర్పాటుకు అనుమతి లేదని, ఆ నిబంధనలను మండపం నిర్వహకులు, కమిటీలు పాటించాలని సూచించారు. గణేష్ మండపంలో రోజంతా వాలంటీర్లు తప్పనిసరిగా ఉండే విధంగా మరియు, భక్తుల సందర్శనను దృష్టిలో వుంచుకుని మండపాలలో క్యూలైన్లను ఏర్పాటు చేసేలా నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. గణేష్ మండపాల నిర్వాహకులు, కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్లతో కూడిన ఫ్లెక్సీలను మండపంలో ఏర్పాటు చేయాలన్నారు. గణేష్ వేడుకల్లో ఎక్కడా శాంతిభద్రతల సమస్య రానివ్వవద్దని, ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంతమైన వాతవరణంలో వేడుకలు జరిగేలా చూడాలని నిర్వాహకులకు సూచించారు. గణేష్ నవరాత్రోత్సవాల ఏర్పాట్ల నిర్వహణ, భద్రతకు సంబంధించిన రాచకొండ పోలీస్ అధికారులు, జీహెచ్ఎంసీ, అగ్నిమాపక శాఖ, నీటి పారుదల శాఖ, వైద్య శాఖ, విద్యుత్, రవాణా తదితర శాఖల అధికారులతో సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. వీరందరితో కలిసి సమన్వయం చేసుకుంటూ శాంతియుతంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు సజావుగా జరుపుకునేలా చూడాలన్నారు. నిమజ్జనోత్సవానికి అవసరమైన పోలీస్ బందోబస్తు, స్విమర్స్, నిమజ్జనానికి వినియోగించే క్రేన్స్, లైటింగ్స్, సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నిమజ్జనం సందర్భంగా చెరువులు, ఇతర నిమజ్జన నీటి కుంటల వద్ద వీధి దీపాలు, ఫ్లడ్ లైట్లు, అవసరమున్న మేర క్రేన్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. భక్తుల సౌకర్యార్థం గణేశ్ నిమజ్జనం జరిగే చెరువు కట్టల వద్ద టెంట్లు, విద్యుత్ లైట్లను, బారికేడ్లను, మంచి నీటి సౌకర్యం, మొబైల్ టాయిలెట్ల ఏర్పాటు, వైద్య సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు మాట్లాడుతూ... వివిధ సమస్యలను రాచకొండ కమిషనర్ దృష్టికి తీసుకురావడం జరిగింది. ఆ సమస్యలు తాము పరిశీలించి చర్యలు తీసుకుంటామని, గణేష్ ఉత్సవాల్లో ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి డిసిపి రాజేష్ చంద్ర ఐపిఎస్, ట్రాఫిక్ డిసిపి 1 అభిషేక్ మహంతి ఐపీఎస్, ట్రాఫిక్ డీసీపీ 2 శ్రీనివాసులు, మల్కాజ్గిరి %×/ఎ% డిసిపి గిరిధర్ రావు ఐపీఎస్, ఎల్బీనగర్ డిసిపి సాయి శ్రీ, డిసిపి ఎస్ బి, డిసిపి క్రైమ్స్ అరవింద్, డిసి ఉమెన్ సేఫ్టీ ఉషరాణి, మల్కాజ్గిరి అడిషనల్ డీసీపీలు, ఏసిపిలు, భగవంత రావు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి జనరల్ సెక్రటరీ, రావినూతల శశిధర్, వైస్ ప్రెసిడెంట్, రామరాజు విశ్వహిందూ పరిషత్, నర్సింగ్ పురాయ వైస్ ప్రెసిడెంట్ భాగ్యనగర్ ఉత్సవ సమితి, బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు కళ్యాణ నిరంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రియల్ ఎస్టేట్ కార్యాలయాన్ని ప్రారంభించిన మేయర్



**మహేశ్వరం సెప్టెంబర్ సమ సమాజం:** మహేశ్వరం మండలం మన్ సాన్ పల్లి చౌరస్తాలో ఈరోజు అంగోతు భాస్కర్ నాయక్ కి చెందిన ఏవిఎన్ రియల్ ఎస్టేట్ కార్యాలయాన్ని ప్రారంభించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మరియు మేయర్ చిగిరింత పారిజాత నర్సింహ రెడ్డి. ఈ కార్యక్రమంలో కృష్ణ నాయక్. మాజీ సర్పంచ్ , అభిలాష్ గౌడ్. ఉప సర్పంచ్ , చంద్రు నాయక్ .వార్డ్ మెంబర్, మెగావత్ భాస్కర్ .వార్డ్ మెంబర్, అల్లే కుమార్ .మహేశ్వరం గ్రామం ప్రెసిడెంట్ , గొల్లూరి రాజు .యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు, ఘన్సీరాం, నాయక్, ఆనంద్ నాయక్, రాఘవేందర్ రెడ్డి , జంగయ్య, శివ, సేవ్య నాయక్, మెంగ్య నాయక్, భాస్కర్ నాయక్, రవి కుమార్, శ్రీను నాయక్, అరుణ్ కుమార్, మధు కిరణ్, మహేందర్ , శివ నాయక్ , నర్సింహా , రాఘవేందర్, జగదీశ్ , శశికాంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తుక్కుగూడలో తీవ్ర ఉద్రిక్తతం

**మహేశ్వరం సెప్టెంబర్ సమ సమాజం:** మరోపాతబస్తీ, మరో బార్కస్, మరో చంద్రాయణగుట్ట చేయాలని మంత్రి సబితమ్మ కుట్ర పన్నుతున్నారని అందెల శ్రీరాములు ఆగ్రహం వ్యక్తం చేశారు. మహేశ్వరం నియోజకవర్గం పేద లబ్ధిదారులకు కేటాయించాల్సిన డబుల్ బెడ్ రూమ్స్ ను వక్రమార్గంలో ఓ వర్గానికి కట్టబెడుతున్న అధికార పార్టీ నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా తుక్కుగూడ చౌరస్తాలో నిరసన చేపట్టారు. భారీగా తరలి వచ్చిన లబ్ధిదారులతో కలిసి రోడ్డుపై బైఠాయించిన అందెల శ్రీరాములు సహా బీజేపీ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. అందెల శ్రీరాములు అరెస్టును అడ్డుకున్న యువకులపై పోలీసులు తీవ్రంగా కొట్టారు. వందలాది మంది పోలీసులు శ్రీరాములు యాదవ్ చుట్టుముట్టి నిరంకుశ దోరణితో బలవంతంగా అరెస్టు చేశారు. రాజకీయాలకు అతీతంగా బీఆర్ఎస్ నాయకులు ఆలోచించాలి. మీ రాజకీయ భవిష్యత్తును సమాధి చేసే కుట్రకు మంత్రి సబితా ఇంద్రారెడ్డి పాల్పడుతున్నారని అందెల శ్రీరాములు ఆవేదన వ్యక్తం చేశారు.

# నూతనంగా నిర్మించిన రఘు రామ ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవానికి హాజరైన బాలెంల సైదులు

**నూతన ఫంక్షన్ హాల్ నీ మండల ప్రజలు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేసిన బాలెంల సైదులు**



**అడ్డగూడూర్ :సమ సమాజం:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రంలో నూతనంగా నిర్మించి మండల ప్రజలకు అందుబాటులోకి వచ్చిన శ్రీ రఘు రామ ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవానికి హాజరైన %ఎఖఎ% రాష్ట్ర అధ్యక్షులు బాలెంల సైదులు వారితో పాటు ఫంక్షన్ హాల్ అధినేత అంజిరెడ్డి, తుప్పతీ బీరప్ప,వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడు అరెస్టు అప్రజస్వామికం

**- ప్రజల కోసం పోరాడుతున్నందుకే ఈ అక్రమ అరెస్టులు**

**-పీర్జాదిగూడ తెదేపా అధ్యక్షుడు కూతాడి నర్సింహ**

**మేడిపల్లి సెప్టెంబర్ 9/సమ సమాజం:** నంద్యాల పర్యాటనలో ఉన్న తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి శిభిరం వద్దకు శనివారం తెల్లవారుజామున పోలీసులు వెళ్ళి బస్సు లో నుండి బయటకు పిలిచి అరెస్టు నోటీసులు ఇచ్చి అరెస్టు అప్రజస్వామికమని పీర్జాదిగూడ నగర తెదేపా అధ్యక్షుడు కూతాడి నర్సింహ ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దాదాపుగా 45 సంవత్సరాల రాజకీయం మీద మచ్చ వేయాడానికి ఎన్నో కుట్రలు చేస్తున్నాడని, ఇలాంటి అక్రమ అరెస్టులు, కేసులు ఎన్ని పెట్టుకున్న ప్రజలనుండి చంద్రబాబు నాయుడు ను ఎవరూ వేరుచేయలేరని, అంతిమంగా గెలిచేది ప్రజాస్వామ్యమే అని అన్నారు. ప్రాథమిక ఆధారాలు చూపించకుండా అరెస్టు చేసే విధానాని ఆంధ్రప్రదేశ్ లో అవలంభిస్తున్నారని, లా అండ్ ఆర్డర్ ను కంట్రోల్ పోలీసులైతే జగన్ మోహన్ రెడ్డి పార్టీ నాయకులకు ఏం సంబంధమని అన్నారు. నాయకుడు అరెస్టు అయితే కార్యకర్తలు, అభిమానులు భయటకు రావోద్దంటే ఎలానని, ఇది కేవలం కక్ష్య సాదింపు చెర్యనేనని మండిపడ్డారు.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **Panidhar PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
RNI.TELTEL/2016/ 73311, Cell:8464816456 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in